నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
పేజీలు 8
బుధవారం | 11 జూన్ 2025







## చమర్తి నాయకత్వంలో పనిచేస్తాం

**-చమర్తిని గజమాలతో ఘనంగా సన్మానించిన ఒంటిమిట్ట తెలుగు తమ్ముళ్ళు**

**-ఒంటిమిట్టలో టిడిపి బలోపేతానికి కలిసికట్టుగా పని చేస్తాం,,,**

**రాజంపేట, మేజర్ న్యూస్:** కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటున్న రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు నాయకత్వంలో పని చేసేందుకు సిద్ధమని ఒంటిమిట్ట తెలుగు తమ్ముళ్ల తెలియజేశారు. మంగళవారం రాజంపేట టిడిపి కార్యాలయంలో రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ను ఒంటిమిట్ట టిడిపి నాయకులు మంగళవారం కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఒంటిమిట్ట టిడిపి నాయకులను చమర్తి ఆత్మీయంగా పలకరించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ఒంటిమిట్ట మండలంలో టిడిపి నాయకులంతా కలిసి పార్టీ బలోపేతానికి కృషిచేయాలని, సమస్యల పరిష్కారానికి కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండడానికి మిగతా 2లో






# ముదుర్లకు మొదటే "మ్యుటేషన్"

❁ అనంతయ్యగారిపల్లెలో భూముల బదిలీల్లో అవకతవకలు

❁ రిజిస్ట్రేషన్ 9 ఎకరాలు ❁ మ్యుటేషన్ 22 ఎకరాలు

❁ అవకతవకల్లో ఆరితేరిన ట్రస్ట్ పేరిట లావాదేవీలు

**రాజంపేట, మేజర్ న్యూస్:** అవకతవకల్లో ఆరితేరిపోయిన ముదుర్ల ఆస్తులు రిజిస్ట్రేషన్ కన్నా ముందే మ్యుటేషన్ అయిపోతున్నాయి. ఒక ఎడ్యుకేషనల్ ట్రస్టు పుల్లంపేట మండలం అనంతయ్యగారిపల్లె రెవెన్యూ గ్రామంలో ఏటిగట్టున 22 ఎకరాలు కొన్నట్లు రెవెన్యూ ఆన్లైన్ రికార్డులు చూపిస్తున్నాయి. అదే సమయంలో 9 ఎకరాలు మాత్రమే ట్రస్ట్ పేరిట రిజిస్ట్రేషన్ అయినట్లు ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ రికార్డులు చూపిస్తున్నాయి. ఈ ప్రకారం చూస్తే మిగతా 13 ఎకరాలు రిజిస్ట్రేషన్ కాకుండానే మ్యుటేషన్ చేసేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ఒకే ట్రస్టుకు రెండు ఖాతా నెంబర్లు**

నిబంధనల ప్రకారం, ఒక గ్రామంలో ఒక వ్యక్తి లేదా సంస్థకు ఒకే ఖాతా నెంబరు ఉండాలి. కానీ, అన్నమాచార్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ పేరిట మిగతా 2లో

## బిజెపికి వ్యతిరేకంగా పనిచేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్

**-అధికారి, ప్రత్యక్ష పార్టీలు బిజెపికి పనిచేస్తున్నాయి**

**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల**

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్ర, దేశంలో బిజెపి పార్టీని వ్యతిరేకిస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని మదనపల్లి రోడ్డులో పిసిఆర్ కళ్యాణ మండపంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా డిసిసి అధ్యక్షులు గాజుల భాస్కర్ అధ్యక్షత వహించారు. సందర్భంగా వైయస్ షర్మిల మాట్లాడుతూ బిజెపి సిద్ధాంతాన్ని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుందన్నారు. దీనిని కాంగ్రెస్ నాయకులు ప్రజలలోకి తీసుకెళ్లాలన్నారు. 10 సంవత్సరాలుగా మిగతా 2లో



## రాజు హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

**రాజంపేట, మేజర్ న్యూస్:** 10వ తరగతి పరీక్షలలో ప్రతిభ కనబరిచిన రాజు హై స్కూల్ విద్యార్థులకు ప్రతిభా అవార్డులు దక్కాయి.. రాజు హై స్కూల్లో విద్య అభ్యసించిన ఇండ్లూరి రెడ్డి రాహిత్య(596/600), టంగుటూరి నాగ కార్తీక్ (595/600), గూడూరు నిహారిక(595/600), ఏకశిరి నవ్యశ్రీ (510/600) లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిభ అవార్డును ప్రధానం చేసింది.. ఈ అవార్డులను రాయచోటిలో సోమవారం నిర్వహించిన షైనింగ్ స్టార్స్ కార్యక్రమంలో కలెక్టర్ చామకూరి శ్రీధర్ అందజేశారు. ప్రశంసా పత్రం,మెడల్, నగదును విద్యార్థులకు అందజేసి కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు అమూల్యమైన సలహాలను సూచనలు అందజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మంగళవారం రాజు హై స్కూల్ సీఈవో గుంటి మడుగు రఘురామరాజు, ప్రిన్సిపాల్ వాయల్పాటి మోహన్ రెడ్డి ప్రతిభా అవార్డులు సాధించిన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేసి అభినందించారు. మిగతా 2లో






# నందమూరి బాలయ్యబాబు సేవాకార్యక్రమాలు స్ఫూర్తిదాయకం

**- టిడిపి ఎన్నారై నాయకులు లోకేష్ కొణిదెల కితాబు**

**- ఎన్.బి.కె ఛారిటబుల్ ట్రస్టుకి రూ.5,55,555 లక్షల విరాళం**



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ చేపడుతున్న సేవాకార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణానికి చెందిన టిడిపి ఎన్నారై విభాగం నాయకులు లోకేష్ కొణిదెల పేర్కొన్నారు. హైదరాబాదులోని బాలకృష్ణ నివాసంలో సోమవారం ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా ఎన్ఆర్ఐ లోకేష్ కొణిదెల పుష్పగుచ్ఛం అందజేసి బాలకృష్ణకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా లోకేష్ కొణిదెల మాట్లాడుతూ నటుడిగా,ఎమ్మెల్యేగా బాలకృష్ణ ప్రజల అభిమానాన్ని చూరగొన్నారన్నారు. అంతేకాకుండా బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రిని ప్రారంభించి అతి తక్కువ ఖర్చుతోనే తెలుగు ప్రజలకు క్యాన్సర్ వైద్యం అందిస్తున్న ఘనత బాలకృష్ణకే దక్కుతుందన్నారు. ఆయన సేవా కార్యక్రమాల పట్ల ఆకర్షితులై తనవంతుగా రూ.5,55,555 లక్షల చెక్కును ఎన్.బి.కే సేవా సమితి చారిటబుల్ ట్రస్టుకి విరాళంగా అందజేసినట్లు ఆయన తెలిపారు. ప్రజా శ్రేయస్సు కోసం పరితపిస్తున్న నందమూరి బాలకృష్ణ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,రాజకీయాల్లో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

# బాలకార్మిక రహిత సమాజ స్థాపనకు కృషిచేద్దాం

**- పోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** సమాజంలో బాలకార్మికులను సంపూర్ణంగా రూపుమాపి బాలకార్మికులు లేని నవసామాజ స్థాపన సమష్టి కృషితోనే సాధ్యమని పోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పోర్డ్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో మాట్లాడుతూ జూన్ 12న ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని 10వ తేది నుండి 12వ తేదీ వరకు మదనపల్లి పట్టణంలో బాలలసంఘాలు,కిషోరబాలికల సంఘాల సభ్యులు,తల్లితండ్రులకు,కాలనీలలో పలు కార్యక్రమాలు పోర్డ్ సంస్థ నిర్వహించి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో బాలకార్మికులను సంపూర్ణంగా లేకుండా చేయాలంటే ప్రజలు, ప్రజాప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు,స్వచ్ఛంద సంస్థలు అందరూ కలసికట్టుగా కృషి చేసినపుడే బాలకార్మిక నిర్మూలన సాధ్యమని తెలిపారు. బాలకార్మిక రక్షణ మరియు నియంత్రణ సవరణ చట్టం 2016 ప్రకారం 6నుండి 14 సంవత్సరాల బాలబాలికలు ఇళ్లలోగాని,పరిశ్రమలలోగాని,వ్యాపారాలలోగాని మరియు కూలి పనులలో ఫుల్ టైంగాగాని,పార్ట్ టైంగా గాని పనులలో పెట్టుకోకూడదన్నారు. అదేవిధంగా 15 నుండి 18 సంవత్సరాల పిల్లలు ప్రమాదకరమైన పనులలో పెట్టుకోకూడదని,చట్టం చెప్పుతుందని,అలా పెట్టుకున్నట్లయితే పైచట్టం ప్రకారం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పోర్డ్ సంస్థ ప్రతినిధులు నిర్మల,సుభాషిణి,స్వర్ణ,జలజ,అల్తాఫ్, జయలక్ష్మి, నరసింహ పాల్గొన్నారు.

# షైనింగ్ స్టార్ అవార్డు అందుకున్న రుద్రయ్యగారి తేజశ్వని




**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** మదనపల్లె పట్టణానికి చెందిన విద్యార్థిని ఆర్.తేజస్విని ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకుగాను 989 మార్కులు సాధించింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఆ విద్యార్థినిని ప్రతిభ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో సోమవారం జిల్లా కేంద్రమైన రాయచోటి నందు జరిగిన షైనింగ్ స్టార్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి,రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డిలు విద్యార్థిని తేజస్వినికి పురస్కారం ప్రదానం చేశారు. ఇందులో భాగంగా విద్యార్థినికి మెడల్,ప్రశంసా పత్రం,నగదు ప్రోత్సాహకంలో భాగంగా రూ.20 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా డిఐఈఓ రవి,డీఈవో సుబ్రహ్మణ్యం,విద్యార్థిని తల్లిదండ్రులు రామశేషు,రేణుక పాల్గొన్నారు. అదేవిధంగా శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ బాబు,అధ్యాపకులు తోటి విద్యార్థినిలు తేజస్వినికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీధర్ బాబు మాట్లాడుతూ తేజస్విని ప్రతిభ అవార్డు అందుకుని తమ కళాశాల కీర్తి ప్రతిష్టలను పెంచిందని కొనియాడారు. అంతేకాకుండా భవిష్యత్తులో మరింత పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# ముంబయిలో జాతీయ సీనియర్ సిటిజన్స్ సెంట్రల్ కౌన్సిల్ సమావేశం

**- ఎపి నుండి హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ**

**- రైల్వే రాయితీపై ప్రధానికి పోస్ట్ కార్డులు పంపాలని తీర్మానం**

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ఆలిండియా సీనియర్ సిటిజన్స్ కాన్ఫడరేషన్ సెంట్రల్ కౌన్సిల్ సమావేశం రెండు రోజులపాటు ముంబయిలో ఉన్ని అధ్యతన నిర్వహించ బడింది. ఆల్ ఇండియా సీనియర్ సిటిజన్స్ కాన్ఫడరేషన్ సెంట్రల్ కౌన్సిల్ సెక్రటరీ జనరల్ శ్రీహరి శిధయ్ ఫైనాన్స్ సెక్రటరీ అంకుష్ జంబాలి,ఆల్ ఇండియా సీనియర్ సిటిజన్స్ కాన్ఫడరేషన్ సెంట్రల్ కౌన్సిల్ మాజీ అధ్యక్షులు డి.యన్.చావ్ కి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మూర్తి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ, ఆంధ్రప్రదేశ్ సెక్రటరీ జనరల్ రామచంద్రరావు, కరుణాకర్,గణేష్ శివకుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో 2025-2028 ఆల్ ఇండియా సీనియర్ సిటిజెన్స్ కాన్ఫడరేషన్, ఎలక్షన్స్ గురించి చర్చించారు. ఢిల్లీలో కార్యాలయాన్ని ఏర్పాటు చేసే విషయంపై సభ్యుల సలహాలు,సూచనలు తీసుకున్నారని తెలిపారు. జాతీయ సీనియర్ సిటిజన్లకు రైల్వే రాయితి పునరుద్ధరించుటకు ప్రధానమంత్రికి 29 రాష్ట్రాల నుండి పోస్ట్ కార్డుల ద్వారా సీనియర్ సిటిజిక్స్ లేఖలు రాయాలని ప్రతిపాదించారు. పార్లమెంటులో ఎంపీల ద్వారా రాయితీ ప్రతిపాదనలు తెలియజేయాలని వారికి వినతిపత్రాలు ఇవ్వాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి సీనియర్ సిటిజన్స్ పోస్ట్ కార్డుల ద్వారా రైల్వే రాయితీని పునరుద్దరించాలని ప్రధానికి తెలియజేయడం జరుగుతోందని రాష్ట్ర ఉపాధ్యక్షులు మునిగోపాలకృష్ణ వెల్లడించారు.



# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-వేరుశనగ విత్తనాలు, డ్రోన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి**

**సంబేపల్లి మేజర్ న్యూస్:** రైతుల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇస్తూ, పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఖరీఫ్ -2025 సీజన్‌కు సంబంధించి మంగళవారం సంబేపల్లి మండలంలోని నారాయణరెడ్డిగారి పల్లె రైతుసేవా కేంద్రంలో , రైతులకు సబ్సిడీపై వేరుశనగ విత్తన బస్తాల పంపిణీ చేపట్టారు. ఒక్కో 30 కేజీల విత్తన బస్తా ధర రూ.2850 కాగా, ప్రభుత్వం రూ.1140 రాయితీగా ఇవ్వడంతో రైతులు కేవలం రూ.1710 చెల్లించి పొందవచ్చు అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు . రైతులు సులభ పద్ధతిలో తక్కువ ఖర్చుతో పంట పొలాలకు పందులు పిచికారి చేసుకునేందుకు కిసాన్ డ్రోన్లను సబ్సిడీతో అందజేస్తున్నట్టు తెలిపారు. వ్యవసాయ యంత్ర పరికరాల బ్యాంకుల అభివృద్ధిని లక్ష్యంగా ప్రభుత్వం 80 శాతం రాయితీతో కిసాన్ డ్రోన్లను అందజేస్తున్నట్లు తెలియజేశారు . ఈ సందర్భంగా కిసాన్ డ్రోన్ రైతులకు అందజేశారు. ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవడం ద్వారా వ్యవసాయ పనుల్లో సమయాన్ని, ఖర్చులను తగ్గించుకోవచ్చని చెప్పారు. ప్రభుత్వం నుంచి మరిన్ని రాయితీ పథకాలు ఆధునిక పరికరాలు త్వరలో అందు బాటులోకి రానున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి మరిన్ని రాయితీ పథకాలూ, ఆధునిక పరికరాలూ త్వరలో అందుబాటులోకి రానున్నాయని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు శ్రీలత, ఎంపీడీవో రామచంద్ర, వ్యవసాయ అధికారులు రమేష్ రాజు, కిషోర్ నాయక్, మహబూబ్ భాషా, గీత, విస్తరణ అధికారులు రెడ్డి వెంకటరమణ, రేణుక,టిడిపి నాయకులు నూరు ఎకరాల రంగారెడ్డి, సహదేవ రెడ్డి వంగిమల శివప్రసాద్ రెడ్డి మాజీ సర్పంచ్ శశిధర్ రెడ్డి ఎంపీటీసీ రామరాజు వ్యవసాయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# 20లీటర్లు నాటు సారా సీజ్ -వ్యక్తి అరెస్ట్

**కలకడ,మేజర్ న్యూస్:** 20లీటర్లు నాటుసారా సీజ్ చేసి అందుకు పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాయచోటి ఇఎస్ టిఎఫ్ సిఐ (ప్రోహిబిషన్ మరియు ఎక్సైంజ్ ) యల్లయ్య తెలిపారు. సిఐ కథనం మేరకు మంగళవారం కలకడ మండలం బాలయ్య గారి పల్లి పంచాయతీ,సుగాల కాలనీలో నాటు సారావిక్రీస్తునట్లు అందిన రహస్య సమాచారం మేరకు తన సిబ్బంది మోహన్ రెడ్డి,హుస్సేన్,బాలకృష్ణ,జానీఫ్,లతో కలిసి దాడులు నిర్వహించగా సుగాలి కాలనీకు చెందిన కృష్ణానాయకు కుమారుడు బి రాజా నాయక్ వద్ద నిల్వ ఉన్న 20 లీటర్ల నాటు సారాను గుర్తించి సీజ్ చేసినట్లు వ్యక్తిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు సదరు రాజానాయకు నాటు సారా సరఫరా చేసిన సంబేపల్లి మండలం శెట్టిపల్లి గ్రామానికి చెందిన బుక్కే ఆదిరెడ్డి నాయక్ సరఫరా చేసినట్లు నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు సదరు ఆదిరెడ్డి నాయకపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సారా అమ్మిన విక్రయించిన రవాణా చేసిన నిల్వ కలిగినట్టు కనిపెట్టిన చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# "వికసిత భారతదేశపు అమృతకాలం" సేవా, సుపరిపాలన

పేదల సంక్షేమానికి 11 సంవత్సరాలు - నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**రాజంపేట,మేజర్ న్యూస్ :** రాజంపేట లోని గాంధీ విగ్రహం కూడలి నందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి 11 సంవత్సరాల సూపర్ పాలన పూర్తయిన సందర్భంగా పాలాభిషేకం నిర్వహించి అనంతరం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చి నేటితో 11 సంవత్సరాలు పూర్తయినాయని అన్నారు నరేంద్ర మోడీ నాయకత్వంలో"వికసిత భారత దేశపు అమృతకాలం" సేవా, సుపరిపాలన, పేదల సంక్షేమానికి 11 సంవత్సరాలు.రైతు సంక్షేమమే-దేశ సంక్షేమం అని భావించిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీబడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ వచ్చారు.2013-2014లో 21,930 కోట్లు, 2024-2025లో 1 లక్షా 27 వేల కోట్లు, గతంతో పోల్చుకుంటే ఇప్పుడు అత్యధికంగా 480% పెరుగు దల.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 11సం.ల సుపరిపాలనలో... 1.76 లక్షల స్టార్టప్ ల ద్వారా 17.6 లక్షల ఉద్యోగ కల్పన,కొత్తగా 8 ఐఐఎం,7 ఐఐటి ,23 ఎయిమ్స్,570 నూతన యూనివర్సిటీలు ఏర్పాటు,పిఎం స్కిల్ డెవలప్మెంట్ ద్వారా 1.42 లక్షల యువతకి శిక్షణ,పిఎం రోజ్ గార్ మేళా ద్వారా 10 లక్షల ఉద్యోగాలు,నూతన విద్యా విధానం 2020,10 వేల ఆటల్ టింకరింగ్ ల్యాబ్స్ ఏర్పాటు,ప్రతి నెల ఒక కొత్త యూనికాన్ ఏర్పాటు,పారా ఒలింపిక్స్ లో 19 పతకాలు, ఖేలో ఇండియా ద్వారా 27,500 మంది క్రీడాకారులకు సహకారం. అలాగే రక్షణ రంగంలో ప్రపంచం మొత్తం నిద్రపోయే విధంగా మన దేశ రక్షణ వ్యవస్థ పటిష్టంగా తయారు చేయడం మనమందరం చూసాం మనం పాకిస్థాన్పై దాడితో అది తేటతెల్లమైపోయింది అలాగే శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారతదేశ ముందందు వేయడం జరిగింది ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం ముందుకు వెళుతుందని2047 విక్షిత్ భారత లక్ష్యంగా ప్రజల సంక్షేమమే ధ్యేయంగా మోడీ సుపరిపాలన సాగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ పట్టణ అధ్యక్షులు వివి రమణ పట్టణ ప్రధాన కార్యదర్శి పెనుగొండ రమణ బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. పాపయ్య బిజెపి మండల ఉపాధ్యక్షులు వేణు ప్రసాద్ రాజు బిజెపి రైల్వేకోడూరు అసెంబ్లీ కో కన్వీనర్ గాదెల శ్రీనివాసులు, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు, బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తిపాటి నవీన్ కుమార్ ,బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు రమణారెడ్డి, బిజెపినాయకులు తోట నగేష్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ బలోపేతానికి పిల్లస్వామి నాయక్ కృషి అమోఘం

- నాయకుల సమక్షంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ బలోపేతానికి పిల్లస్వామి నాయక్ కృషి అమోఘమని ఆ పార్టీ నాయకులు కొనియాడారు. మంగళవారం పట్టణంలోని సొసైటీ కాలనీలోని బిజెపి రాజం పేట పార్లమెంటరీ కార్యాలయం నందు అన్నమయ్య జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు పిల్లస్వామి నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి,శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భాజాపాకు వీరవిధేయుడుగా పిల్లస్వామి నాయక్ పార్టీ కార్యక్రమాలను చురుగ్గా నిర్వహిస్తున్నారన్నారు. బిజెపి జిల్లా ఎస్టీ విభాగాన్ని ఆయన సమర్థవంతంగా ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు.బిజెపి అభ్యున్నతికి కృషి చేస్తున్న పిల్లస్వామి నాయక్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎల్లంపల్లి ప్రశాంత్,జిల్లా కార్యదర్శి ఆకుల కృష్ణమూర్తి, బిజెపి సీనియర్ నాయకులు భువనేశ్వరి సత్య,బిజెపి సీనియర్ నాయకులు బండి ఆనంద్,అసెంబ్లీ కన్వీనర్ భగవాన్,బీజేపీ సీనియర్ నాయకులు పులి నరేంద్ర, మదనపల్లె రూరల్ వన్ అధ్యక్షులు మఠం కిరణ్ కుమార్,మదనపల్లి రూరల్ టు అధ్యక్షులు తరిగొండ వెంకటరమణారెడ్డి,బిజెపి యువమోర్చా కోసూరి భవాని,మహిళా మోర్చ అధ్యక్షురాలు బాలజ్యోతి,శంకర్ రెడ్డి,బిజెపి యువ నాయకులు గోకుల్,బిజెపి శరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఏపిసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలను కలిసిన రెడ్డి నిగార్ సుల్తానా



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పర్యటనకు విచ్చేసిన ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలను మదనపల్లి పట్టణానికి చెందిన డిసిసి మహిళా అధ్యక్షురాలు రెడ్డి నిగార్ సుల్తానా మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి రాజకీయ వారసత్వాన్ని పునికిపుచ్చుకున్న వై.ఎస్.షర్మిల కాంగ్రెస్ పార్టీని సమర్థవంతంగా ముందుకు నడిపిస్తున్నారన్నారు. కేంద్రంలోని బిజెపి పాలనతో దేశప్రజలు విసిగిపోయారని,దీంతో మళ్లీ కాంగ్రెస్ పార్టీ పాలనను కోరుకుంటున్నారన్నారు.జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగాన్ని బలోపేతం చేయాలని, అలాగేమదనపల్లి నియోజకవర్గంలో ఇంచార్జి మల్లెల పవన్ కుమార్ రెడ్డి నేతృత్వంలో పార్టీని బలోపేతం చేయాలని సూచించారన్నారు.ఇప్పటి నుండే ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి 2029లో ఇటు రాష్ట్రంలో,అటు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు శక్తివంచన లేకుండా పనిచేయాలని,రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలన్న స్వర్గీయ వైయస్సార్ ఆశయాన్ని నెరవేరుద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మదనపల్లి సమన్వయకర్త మల్లెల పవన్ కుమార్ రెడ్డి,జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కొండుపల్లి ఆనంద్,సీనియర్ నాయకులు సింగం రామకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీనగర్ అంగన్వాడీ సెంటర్‌లో వైభవంగా కోషోర వికాసం కార్యక్రమం



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు లక్ష్మీ నగర్ అంగన్వాడీ సెంటర్ నందు కోషోర వికాసం కార్యక్రమం నిర్వహించారు. బాలికలకు బాల్యవివాహల వల్ల కలిగె నష్టం గురించి వారికి తెలియజేసారు. వాళ్లకు ఏదయినా సమస్యల ఉంటే తమ దృష్టికితీసుకురావాలని సూచించారు. సూపర్వైజర్ సుబ్బలక్ష్మి, చిల్డ్రన్ ప్రొటెక్షన్ ఆఫీసర్ రామలక్ష్మి,జిఎంఎస్కెపవిత్ర, ఏఎన్ఎంఉష, అంగన్‌వాడి కార్యకర్తవెన్నెల,హెల్పర్ రాజేశ్వరి,ఆశ వర్కర్ ధనలక్ష్మి, కిషోర బాలికలు తల్లితండ్రులు మొదలగువారు పాల్గొన్నారు.

# నేడు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం...

దాసరిపల్లి జయ చంద్రారెడ్డి



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు మరియు శంకుస్థాపన కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేసుకొని మరియు అనేక పథకాలు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ విజయవంతంగా మరియు ప్రజల ఆశీస్సులతో పూర్తి చేసినందుకు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గం వ్యాప్తంగా పలు అభివృద్ధి ప్రారంభోత్సవాలు శంకుస్థాపన కార్యక్రమంలో తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి నేడు(11-06-2025) కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఉదయం 8:00 గంటలకు ములకలచెరువు పట్టణములోని హాస్పిటల్ రోడ్డు వద్ద సిసి రోడ్డు ప్రారంభోత్సవంలిలిఉదయం 8:30 గంటలకు ములకలచెరువు పట్టణము నందు వినాయక నగర్ లోని సిసి రోడ్డు ప్రారంభోత్సవంఉదయం9:00గంటలకు కనుగొండ ఆలయ రోడ్డుకు శంకుస్థాపన ఉదయం 10:00 గంటలకు సోంపల్లి చెన్నకేశవ స్వామి దేవాలయము రోడ్డు శంకుస్థాపన ఉదయం 10:30 గంటలకు కేసీ నగర్ లో పైప్ లైన్ ప్రారంభోత్సవంలిఉదయం 11:00 గంటలకు పెద్దపాలెంలో వేరుశనగ విత్తనాల పంపిణీ.ఉదయం 11:30 గంటలకు పర్తికోటలో 70 లక్షలకి సీసీ రోడ్ల శంకుస్థాపన.. మధ్యాహ్నం 12:00 గంటలకు వేపూరి కోట పంచాయితీ రెడ్డివారిపల్లెలో 30 లక్షల రూపాయల సిసి రోడ్ల ప్రారంభోత్సవం మధ్యాహ్నం 12:30కి చింతమాకుల పల్లి పంచాయతీ అమ్మ చెరువు మిట్ట సమీపంలో సిసి రోడ్లప్రారంభోత్సవంజరుగనున్నది. కావున నియోజకవర్గంలోని టిడిపి నాయ కు లు పాల్గొనివిజయవంతంచేయాలని తెలిపారు.

# నేటి నుంచి వేరుశనగ విత్తన కాయల పంపిణీ

**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరు మండలం ఖరీఫ్ పంట కు ఈ సంవత్సరానికి గాను రైతులకు 1644 క్వింటాళ్ల వేరుశనగ విత్తన కాయలు పంపిణీ చేయడం జరుగుతుందని ,మండలవ్యవసాయ అధికారిని ఓ .రమాదేవి తెలిపారు. మంగళవారం మార్కెట్ యార్డులో విత్తన పంపిణీ కార్యక్రమం ప్రారంభించామని రైతులు కు వేరుశనగ రకం కె-6 ధర 1674 రూపాయలు బస్తా ధర (30 కిలోలు )రకం నారాయణి ధర 1710 రూపాయలు బస్తా ధర (30 కిలోలు )ఉందని ,విత్తనా కాయలు కావలసిన రైతులు తమ పట్టాదారు పుస్తకం, ఆధార్ కార్డు ,మొబైల్ తమ వెంట తీసుకుని రైతు సేవ కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకుని తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ఇస్తున్న 40% రాయితీని రైతులందరూ సద్వినియోగంచేసుకోవాలనిలేదంటేప్రభుత్వ సంక్షేమపథకాలకు అన్హరులు అవుతారని తెలిపారు.మార్కెట్‌యార్డ్‌చైర్మన్ రామ్మూర్తి , తెలుగుదేశంనాయకులుఅమర్నాథ్‌రెడ్డి,పోలిశెట్టి సురేంద్ర,మహిళానేతలు,నాయకులు ప్రజా ప్రతినిధులు,అధికారులు,రైతులు పాల్గొన్నారు.



# గ్రామ కమిటీ అధ్యక్షుడిగా సురేంద్ర...



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలం కన్నెమ డుగు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కే రామిగానిపల్లి కు చెందిన సురేంద్ర ఏకగ్రీ వంగా ఎన్నికైనట్లు మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి తెలి పారు. మంగళవారం తంబళ్లపల్లె ఇంచార్జ్ దాసరపల్లి జయచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు మఠంలో జరిగిన ఎన్నికలో ఉపాధ్యక్షుడిగా భూమిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శంకర్ రెడ్డి, ఏడు మంది కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ తమ ఎన్నికకు సహకరించిన జయచంద్రారెడ్డి, రెడ్డప్ప రెడ్డి, నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ పంచాయతీలో టిడిపి పటిష్టతకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో సుధాకర్ రెడ్డి, బాలరాజు, వెంకట రమణ, సోమశేఖర్, మహేష్, కనకరాజు, బిజెపి నాయకుడు కేఆర్ మదన్మోహన్ రెడ్డి, పురుషోత్తం, వీరాంజనేయులు, రామ్మూర్తి నాయుడు, చిన్న రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



**సిద్దవటం మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని మహిళా పోలీస్ సాయి మానస ప్రజలకు అవగాహన కల్పించారు. మండలలోని గొల్లపల్లి అంగన్వాడీ పాఠశాలలో మంగళవారం బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల నిషేధ చట్టం (పిసీఎంఏ) 2006 చట్టం ప్రకారం మహిళలకు కనీస వివాహ వయస్సు 18 ఏళ్లు కాగా, పురుషులకు 21 ఏళ్లు ఉండాలన్నారు. ఈ చట్టం బాల్య వివాహాలకు 2 సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదా రూ. 1 లక్ష వరకు జరిమానా విధించవచ్చునన్నారు. బాల్య వివాహాలు జరిపిన లేదా నిర్వహించే వారికి కూడా శిక్ష వర్తిస్తుందన్నారు. అంగన్వాడీ సూపర్వైజర్ వరలక్ష్మి మాట్లాడుతూ చిన్న వయస్సులోనే వివాహాలు జరగడం వల్ల ఆడ పిల్లలు అనారోగ్యం పాలవుతారన్నారు. చిన్న వయస్సులోనే లైంగిక సంపర్కంతో బాటు, గర్భవతులు కావడం, దీనితో బాటు హెచ్.ఐ.వి, రక్త హీనత సోకడానికీ, భగంధరమనే వ్యాధిరావడానికి ( సన్నని నాళంలా వ్యాపించే కురుపు) అవకాశం ఎక్కువ ఉందన్నారు. ఈ బాలికలకు హోదా, శక్తి, పరిణతి లేకపోవడం వలన గృహ హింసకు, లైంగిక వేధింపులకు, సామాజికంగా విడిగా ఉండడం వంటి పరిస్థితులకు గురౌతారన్నారు.బాల్య వివాహాల వలన చాలా మటుకు వారి చదువు ఆగిపోవడం, లేదా అర్ధవంతమైన పనిలేకపోవడం వలన పేదరికాన్ని అనుభవించవలసి వస్తుందన్నారు. బాల్య వివాహం లింగ వివక్ష, జబ్బులు, బీదరికమనే క్లిష్టమైన విష వలయంగా నిర్లక్ష్యానికి లోనౌతారన్నారు. లేత వయస్సులో వివాహాలు జరగడం వల్ల కాన్పు కష్టం కావటం వల్ల ప్రసూతి మరణాలు, శిశు మరణాలు అధిక శాతంలో సంభవిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్, వరలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ నాగరత్నమ్మ, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ప్రతిజ్ఞ రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావు జయంతి

**వాల్మీకిపురం,మేజర్న్యూస్ :** ప్రతిజ్ఞ రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావు జయంతిని జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పట్టణంలోని మైనారిటీ బాలికల జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ప్రభు చరణ్ మాట్లాడుతూ 1962లో ఇండియా,చైనాకు యుద్ధం వచ్చినప్పుడు విద్యార్థులలో దేశభక్తిని పెంచడానికి పైడిమర్రి ప్రతిజ్ఞ రాశార న్నారు.1964లో ఉమ్మడి ఏపీలోని పాఠ్య పుస్తకాల్లో తొలిసారి ప్రతిజ్ఞ ముద్రిం చబడి ందని,1965నుండి దేశవ్యాప్తంగా విద్యార్థుల చేత ప్రతిజ్ఞ ఆలపించబ డుతోందన్నారు. ప్రతిజ్ఞద్వారా కాశ్మీర్ నుండి కన్యా కుమారి వరకుప్రతి ఒక్కరి గుండెల్లో దేశభక్తిని, జాతీయ సమై క్యతను, సమ గ్రతను చాటిన తెలుగు తేజం పైడిమర్రి వెంకట సుబ్బారావ



న్నారు. దేశభక్తిని,జాతీయతను భవిష్యత్ తరాలకు చాటే విధంగా రచించిన పైడిమర్రి మన తెలుగువాడు కావడం మన అందరికీ గర్వకారణ మన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమా మంజుల, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా అనుదీప్ ఇంగ్లీష్ డ్రీమర్ అకాడమీ 3వ వార్షికోత్సవ వేడుకలు




**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు పట్టణ పరిధిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో అనుదీప్ ఇంగ్లీష్ డ్రీమర్ అకాడమీ మూడవ వార్షికోత్సవ వేడుకలు డైరెక్టర్ అనుదీప్ మరియు సతీమణి సీఈవో ప్రమీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య విశిష్ట అతిథులుగా గా రైల్వేకోడూరు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, మోటివేషన్ స్పీకర్ జెసి బాబు, విక్టరీ స్కూల్ ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి, డి ఆర్ యు సి సి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి, ఎంపీటీసీ లత, సర్పంచులు హరికృష్ణ రెడ్డి, రామకృష్ణ,మాజీ జెడ్పిటిసి రాజేశ్వరమ్మ, వైసిపి నగర అధ్యక్షులు సిహెచ్ రమేష్, మందల నాగేంద్ర లు హాజరయ్యారు. అకాడమీ 3వ వార్షికోత్సవ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదటగా అకాడమీ విద్యార్థినిలు భరతనాట్యం ప్రదర్శించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన విశిష్ట అతిథులకు అకాడమీ డైరెక్టర్ అనుదీప్, సీఈవో ప్రమీల ల చేతుల మీదుగా శాలువాతో సన్మానిచ్చి అకాడమీ జ్ఞాపికను అందజేశారు. సన్మాన కార్యక్రమం అనంతరం వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి మాట్లాడుతూ స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణలో అగ్రగామిగా నిలిచిన అనుదీప్ ఇంగ్లీష్ డ్రీమర్ అకాడమీ సంస్థ మరింత గొప్పగా ఎదగాలని అనేక మందికి స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ ద్వారా ఉన్నత అవకాశాలు పొందాలంటే ఆంగ్లం నేర్చుకోవడం ఎంతో ముఖ్యమని కావున రైల్వేకోడూరు ప్రజలకు దగ్గరగా మన అనుదీప్ అకాడమీ అందుబాటులో ఉందని ప్రతి ఒక్కరు తమ పిల్లలను ఇంగ్లీషులో చక్కగా మాట్లాడాలన్నా చక్కగా రాయాలన్న ఈ అకాడమీ శిక్షణ ఇస్తుందని ఆయన అన్నారు. అంతేకాకుండా అనుదీప్ ఇంగ్లీష్ డ్రీమర్ అకాడమీ భవిష్యత్తులో మరింత ఎత్తు ఎదగాలని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ఆయన అన్నారు.విక్టరీ ప్రిన్సిపల్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ అకాడమీలో చాలామందివిద్యార్థులుస్పోకెన్ఇంగ్లీష్నేర్చుకోవడం చాలా ఆనందంగా ఉందని అంతేకాకుండా ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థులు బయట దేశాలలో చదువుకోవాలంటే స్పోకెన్ ఇంగ్లీష్ ఎంతో అవసరమని ఆయన అన్నారు. డిఆర్యుసిసి సభ్యులు భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఏదైనా ఉన్నతమైన చదువులు చదవాలన్న బయట రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని అక్కడ ఖచ్చితంగా ఇంగ్లీష్ ముఖ్యంగా అవసరం పడుతుందని ఇలా చిన్న వయసు నుండే స్పోకెన్ ఇంగ్లీష్ ఇంగ్లీష్ నేర్చుకుంటే బాగుంటుందని అంతేకాకుండా రైల్వే కోడూరులో ఇటువంటి అకాడమీ ఏర్పాటు చేసిన ఏ ఈ డి ఏ అకాడమీ డైరెక్టర్ అనుదీప్, సీఈవో ప్రమీల కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎక్స్ యానిమేషన్ అకాడమీ డైరెక్టర్ మణికంఠ, వైసిపి నాయకులు గల్లా శ్రీను,అనుదీప్ ఇంగ్లీష్ డ్రీమర్ అకాడమీ బృందంవిద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రవి ఆచూకీ ఎక్కడ?



**రాజంపేట, మేజర్న్యూస్ :** కొల్లావారి పల్లి పంచాయతీ మిట్ట హరిజనవాడకు చెందిన శెట్టిపల్లి రవి అను వ్యక్తి 8 వ తేదీన తెల్లవారుజాము నుండి కనిపించడం లేదని రూరల్ పోలీస్ స్టేషన్లో కుటుంబీకులు ఫిర్యాదు చేసి ఉన్నారు. కుటుంబ కలహాలతో రవి గత రెండు రోజుల నుంచి కనిపిం చకపోవడంపై పలు అనుమానాలు రేకెత్తుతు న్నాయి. కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులురవి ఆచూకీ కనుక్కునే ందుకు ప్రయత్నాలు ముమ్మ రం చేశారు. కావునపై ఫోటో లోని వ్యక్తిఆచూకీ ఎవరికైనా తెలిసినఎడలమన్నూరు పోలీ స్ స్టేషన్ లో తెలియ జేయగల రని లేదా ఈ క్రింది మొబైల్ నెంబర్కు తెలియ జేయ గలరని ప్రార్థన.. 91 94412 52685

## కిషోరి వికాశం మండల స్థాయి శిక్షణ ముగింపు కార్యక్రమం



**కలికిరి మేజర్న్యూస్ :** ఐసిడిఎస్ వాల్మీకి పురం ప్రాజెక్టు పరిధిలోని కలికిరి మండలం లో 1,2, సచివాలయాల పరిధిలో గల కిషోర్ బాలికలు మరియు వారి తల్లులకు కిషోరి వికాసం ముగింపు కార్యక్రమం కలికిరి వెలుగు ఆఫీస్ నందు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సి.డి.పి.ఓ భారతి మాట్లాడుతూ మే రెండవ తేదీ నుంచి ప్రతి వారంలో రెండు రోజులు కిషోర్ వికాసం సమ్మర్ క్యాంపులు శిక్షణా తరగతులు నిర్వహించబడుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కిషోరి బాలికల ఆరోగ్యం విద్య పరిశుభ్రత క్రీడలు వంటి వాటి గురించి చెప్పడమైనది. ఈ ముగింపు కార్యక్రమంలో భాగంగా ఉన్నత బాలికల పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థిని లయిన జె జెనీఫర్ సలోని, పి అఖిల, జి లేఖన ప్రియ, విద్యార్థులకు సన్మానం చేయడం జరిగింది. జి లేఖన ప్రియ నృత్య ప్రదర్శన చేయడం జరిగింది అలాగే తల్లిదండ్రులు బిడ్డలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని తల్లుల చేత పిల్లల చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ భారతి, సూపర్వైజర్ అరుంధతి, ఎమ్మెస్ కే వజ్రావతి అంగన్వాడీ టీచర్స్ కిషోర్ బాలికలు వారి తల్లులు పాల్గొన్నారు.

# నేటి నుండి వేరుశనగ విత్తనాలకు నమోదు

– వ్యవసాయ అధికారిణి మమతారెడ్డి



**కలికిరి మేజర్ న్యూస్:** ప్రభుత్వం సబ్సిడీపై రైతులకు అందించే వేరుశనగ విత్తనాల నమోదు ప్రక్రియ బుధవారం నుంచి రైతు సేవ కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ అధికారిణి మమతారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కలికిరి మండలానికి కే6 రకం 300 కింటాలు, నారాయణి రకం 690 క్వింటాళ్లు, టి సి జి ఎస్ రకం 99.9 క్వింటాళ్లు ప్రభుత్వం కేటాయించినట్లు ఆమె తెలిపారు. అర్హులైన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, సెల్ ఫోన్ ను తమ వెంట తీసుకుని తమకు సంబంధించిన రైతు సేవా కేంద్రాల దగ్గరికి వెళ్లాలని ఆమె తెలిపారు.కే6 30 కేజీల బస్తా 1674, టిసిజిఎస్ 30 కేజీలు బస్తా 1674, నారాయణ 30 కేజీలు బస్తా 1710 రూపాయలు ప్రభుత్వం నిర్ణయించి నట్లు ఆమె తెలిపారు. అర్హులైన రైతులు ఈ సబ్సిడీ వేరుశనగ విత్తనాలను తీసుకెళ్లి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కలెక్టర్ చేతుల మీదుగా షైనింగ్ స్టార్స్ అవార్డు అందుకున్న చరితార్ధని,వైష్ణవి




**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా విక్టరీ షైనింగ్ స్టార్స్ అవార్డు మరియు 20000 వేల రూపాయలు బహుమతిగా తీసుకున్న విక్టరీ స్కూల్ ఆణిముత్యాలు చరితార్ధని వైష్ణవి. అలాగే జిల్లా మొత్తం మీద కలెక్టర్‌తోకూర్చొనిభోంచేసే అరుదైన అవకాశం మన విక్టరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని చిరంజీవి చరితార్ధనికి దక్కటం అదృష్టంగా భావిస్తున్నాము. రైల్వేకోడూరు విద్యారంగంలోఅరుదైనరికార్డులు సాధించటం మన విక్టరీ విద్యాసంస్థలకే సాధ్యమని మరోసారిరుజువైనది. ఇందుకు సహకరించిన టీచర్లకు తల్లిదండ్రులకు శ్రేయోభిలాషులకు హృద యపూర్వక కృతజ్ఞతలు అభినందనలు పసుపులేటి చరితార్ధిని మాట్లాడుతూనాకు వచ్చిన 20000 నగదు బహుమతిని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాల కొరకు ఆయన శాలరీ నుంచి అనాథ శరణాలయంకి ఇచ్చారో అలాగే నా వంతు సహాయంగా నా స్కాలర్షిప్ ( ప్రతిభ అవార్డు )అమౌంట్‌ని నేను ఇస్తున్నాను. అని చెప్పగానే తన తండ్రి పసుపులేటి సాగర్ ఎంతో సంతోషం వ్యక్తం చేశారు.

## సాగులో పోషక యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన

– కొత్తవారిపల్లెలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్

– హాజరైన వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ నవ్యజ్యోతి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** కృషి విజ్ఞాన కేంద్రం,కలికిరి సమన్యయకర్త డాక్టర్ కె.మంజుల పర్యవేక్షణలో వికసిత్ కృషిసంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని సోమవారం మదనపల్లె మండలం,కొత్తవారిపల్లి నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రాంతీయ వ్యవసారు పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ నవ్యజ్యోతి హాజంయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేరుశనగ నువ్వులలో నూతన వంగడాలు యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ఉద్యాన శాస్త్రవేత్తలు డాక్టర్ ఎ. శ్రీనివాసులు మాట్లాడుతూ టమాట పంటలో సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ పద్ధతుల గురించి వివరిం చారు. అలాగేరైతులు పంటలకు సరిపడా ఎరువులు మాత్రమే వేసుకోవాలని, జీవ శిలీంధ్ర నాశినులు జీవన ఎరువుల ప్రాముఖ్యత గురించివివరించి,వాటినిఎలా వినియోగించాలో వెల్లడించారు. ఉద్యాన పాలిటెక్టిక్ కలిగిరి నందు అధ్యాపకులు డాక్టర్ రమేష్ భూసార పరిక్షణ యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి,రైతులం దరూ తప్పనిసరిగా భూసారపరీక్షలు చేయించి భూమి ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.కె సిబ్బంది రైతులు పాల్గొన్నారు .అనంతరం రైతు ద్వారకనాథ్ సాగు చేసిన తమలాపాకు తోటను సందర్శించారు.

## మీ ఇంటికి ఆధార్ లింక్ చేయించుకోండి

– అశ్రద్ధ చేస్తే ఇబ్బందులు తప్పవు – డిప్యూటీ ఎంపీడీవో సునీల్ వెల్లడి



**నందలూరు మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం "స్వర్ణ పంచాయతీ" విధానాన్ని తీసుకొచ్చింది. ఈ విధానం ద్వారా గ్రామ పంచాయతీ పరిధిలో గల ఇంటి యజమాను ల ఇళ్లకు ఆధార్ లింకు చేయబడుతుంది. ఇకపై ఇళ్లకు స్వర్ణ పంచాయతీ వెబ్ పోర్టల్ లో ఆధార్ లింక్ ను ప్రభుత్వం తప్పనిసరి చేసింది. పంట భూములు ఏ విధంగా ఆన్ లైన్ అవుతున్నాయో ఇక నుంచి పంచాయతిల లో ఇల్లు కూడా ఆ విధంగానే ఆన్ లైన్ విధానం పక్కాగా అమలవుతుంది. దీనివల్ల అక్రమ రిజిస్ట్రేషన్లకు అవకాశం ఉండదు. ప్రస్తుతం ఇంటి పన్ను రశీదు ఆధారంగా ఇంటి రిజిస్ట్రేషన్ లను సబ్ రిజిస్టర్ కార్యాలయంలో చేస్తున్నారు. కొందరు తప్పుడు ఇంటి పన్ను రశీదులతో రిజిస్ట్రేషన్ చేయించుకోవడం వల్ల చాలా సమస్యలు తలెత్తుతున్నాయి. ఇకపై ఆ విధానం ఉండదు. ఖచ్చితంగా ఆన్ లైన్ లో ఆ ఇల్లు ఉండాలి. అప్పుడే రిజిస్ట్రేషన్ అవుతుంది. 2016-17 సంవత్సరం ఇంటి పన్నుల రివిజన్ సమయంలో కొందరు ఇంటి యజమానులు ఆధార్ కార్డులు ఇచ్చారు. వాటి ఆధారంగా గ్రామపంచాయతీలో ఆన్‌లైన్ చేస్తున్నారు. అయితే చాలామంది ఈ ఆధార్ కార్డులు ఇవ్వకపోవడం వల్ల గ్రామ పంచాయతీ సిబ్బంది వారి టార్గెట్ పూర్తి చేయడానికి ఏదో ఒక నెంబర్ వేస్తున్నారు. అది ఇంటి యజమానులకు భవిష్యత్తులో సమస్యలు తలెత్తుతాయి. అందువల్ల మీ ఇల్లు సక్రమంగా ఆన్‌లైన్ అయిందో లేదో మీ పంచాయతీ కార్యాలయం వద్దకు వెళ్లి చూసుకోవడం ఉత్తమం. ఇదిలా ఉండగా చాలా మంది ఇల్లు నిర్మించి అద్దెలకి ఇచ్చేస్తుంటారు. ఆ యజమానులుఅందుబాటు లో ఉండకపోవడం కూడా ఆన్‌లైన్ చేయడానికి సమస్యలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా పెద్ద పంచాయతీల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంది. ఇంటి యజమానులు స్థానికంగా ఉండకపోవడం వల్ల ఈ ఆన్ లైన్ కు అంతరాయం కలుగుతుంది. ఇప్పటికైనా ఇంటి యజమానులు బాధ్యత వహించి ఇంటిని ఆన్‌లైన్ చేసుకోవాలని పంచాయతీ ఉన్నతాధికారులు స్పష్టం చేస్తున్నారు. అయితే కోర్టు వివాదాలు, కుటుంబ వివాదాల్లో ఉన్నవాటికి ఆన్‌లైన్ అయ్యే అవకాశం ఉండదు.

## జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి : సిఐటియు పిలుపు



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 29 చట్టాలను, నాలుగు లేబర్ కోడులుగా మార్చి పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చిన వాటిని రద్దు చేయాలని, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. పుల్లంపేటలో, సిఐటియు మండల సమన్వయ కమిటీ సమావేశం మంగళవారం, ఎస్. శ్రీలక్ష్మి అధ్యక్షతన జరిగినది. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 8 గంటల పనిని, 12 గంట లకు పెంచడం, రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం 8 గంటల పని 10 గంటలకి పెంచుతూ క్యాబినెట్ తీర్మానించడం, దుర్మార్గమన్నారు. కనీస వేతనాల చట్టం, పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాడ్యుటి, లాంటిహక్కులు కార్మికులు కోల్పోతారన్నారు. స్కీం వర్కర్లకు, అంగన్వాడి, ఆనిమేటర్స్, ఆశ, మధ్యాహ్న భోజనం, లాంటి వారికి గౌరవ వేతనం పేరుతో వెట్టి చాకిరి చేస్తున్నారన్నారు విమర్శించారు. మోటార్ ట్రాన్స్పోర్ట్ ఆక్ట్ ప్రకారం, డ్రైవర్లు ప్రమాదం యాక్సిడెంట్ జరిగితే, పది సంవత్సరాలు, జైలు శిక్ష, పది లక్షలు, నష్టపరహారం, చెల్లించే విధంగా, మార్చినారన్నారు. రేపు నెల జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శిఎస్‌శ్రీలక్ష్మిమాట్లాడుతూ అంగన్వాడి, ఆశ, వివోఏ, మధ్యాహ్న భోజనం, వీఆర్ఏ లకు,కనీస వేతనం, 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. యాపులు పేరుతో అధికారుల వేధిస్తున్నారు అన్నారు. ఎన్నికల్లో అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. మినీ వర్కర్స్‌ని, మెయిన్ వర్కర్స్‌గా, మారు స్తూ జీవో ఇవ్వాలన్నారు. ఆనిమేటర్స్ కి, మూడు సంవత్సరాల, తర్వాత తొలగించే సర్క్యులర్ రద్దు చేయాలన్నారు. సెల్ ఫోన్లు, ట్యాబులు, అందించాల న్నారు. కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ని, ఆశాలుగా మార్చాలన్నారు. మహిళలకు, పట్టపగలే రక్షణ లేకుంటే, రాత్రి డ్యూటీ లో, చేయాలని, నిర్ణయించడంఅన్యాయం అన్నారు. ఈ కార్యక్ర మంలో, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు, మద్దిల ప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం, సిఐటియు పుల్లంపేట మండల సమన్వయ కమిటీని, ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు, చంద్రశేఖర్ ప్రకటించారు. మండల కన్వీనర్ గా, పి రోజా ,కో కన్వీనర్‌గా,పిశ్రీనివాసులు,ఏ.రోజా, కమిటీ సభ్యులుగా, వెంకట రమణ,సునీత,స్వర్ణలక్ష్మి,అమరావతి,వనజకుమారి, నాగ లత, విజయ లక్ష్మి, చెంచులక్ష్మి, లక్ష్మి, విజయ, పెంచలయ్య, కో ఆప్షన్ ఇద్దరు. శ్రామిక మహిళ కన్వీనర్‌గా, ఎస్ శ్రీలక్ష్మి, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీల సమస్యల గురించి రెవెన్యూ తహసిల్దార్‌కు అర్జీలు

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** వ్యవసాయ కార్మిక సంఘం (బి కేఎంయు) ఆధ్వర్యంలో రాష్ట్ర సమితి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట నిరుపేదల సమస్యలపై ఆందోళన కార్యక్రమాలు చేపట్టి జాతీయ గ్రామీణఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల సమస్యలపై రెవెన్యూ తహసిల్దార్‌కు అర్జీలు ఇవ్వడం జరిగినది, ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) అన్నమయ్య జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పండు గోల మణి, రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్ ఎం జయరామయ్య మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు దశాబ్దాలు గడుస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి కూలీలకు ఒరిగిందేమీ లేదని అంతేకాకుండా సంవత్సరానికి 13 సార్లు డీజిల్ ,పెట్రోల్, వంట గ్యాస్ ధరలను పెంచి పేదవాడి ఏమి కొని తినే పరిస్థితులు లేకుండా చేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు, అంతేకాకుండా జాతీయ గ్రామీణ ఉపాధి కూలీలకు కొలతలతో పని లేకుండా ఇప్పుడు ఉన్న నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా రోజువారి కూలీ 700 రూపాయలకు పెంచాలని, ప్రతి ఉపాధి కూలికి పని ముట్లు ఇచ్చి ప్రతిరోజు పని చూపి ంచాలని, సంవత్సరంలో 250 రోజులు పని కల్పించా లని, పని జరిగే చోట్ల ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఏర్పాటు చేసి, సమ్మర్ లో వడదెబ్బ తగలకుండా మజ్జిగ, షెల్టర్లు ఏర్పాటు చేయాలని, పనిచేస్తున్న సమయంలో ఉపాధి కూలీ మరణిస్తే ఆ కుటుంబానికి 20 లక్షల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని



తదితర 32 డిమాండ్లపై తహసీల్దార్‌కి మెమోరాండం ఇవ్వడం జరిగిందన్నారు, అదేవిధంగా ఎన్డీఏ కూటమి రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తి చేసుకున్న ఓట్లకు ముందు హామీలు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఏమాత్రం మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాడని తెలిపారు. ఏ గ్రామంలోనైనా మంచినీళ్లు దొరకడం కష్టంగా ఉంది గాని, బెల్ట్ షాపుల ద్వారా ప్రతి గ్రామంలో మందు మాత్రం విచ్చలవిడిగా ఏరులై పారి యువతను తప్పుదారి పట్టిస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వానికి రాబోయే ఎలక్షన్లలో తగిన బుద్ధి చెప్పాలని వారు అన్నారు ,తక్షణమే గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ షాపులు ఎత్తివేయాలని లేదంటే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) ఆధ్వర్యంలో గ్రామీణ కష్ట జీవుల పల్లెబాట కార్యక్రమం చేపట్టి రాబోయే ఎలక్షన్లలో రాష్ట్ర ప్రభుత్వానికి పేదల ద్వారా తగిన బుద్ధి చెబుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు కే వెంకటరమణ, ఏడికి వెంకటేశు, నరసింహులు, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలి

– మెరుగైన పౌష్టికాహారాన్ని పేద బిడ్డలకు అందించాలి – బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీచందు




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో పేద విద్యార్థుల పెట్టే బువ్వ కంటే జైలు ఖైదీలకు పెట్టే బువ్వే నయమా అన్నట్లు కూటమి పాలనలో పరిస్థితి ఉందని బహుజనసేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీచందు ఆవేదన చెందారు.రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ హాస్టల్స్ విద్యార్థుల భోజన విషయంలో అన్ని ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించాయని దుయ్యబట్టారు.హాస్టల్ విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బహుజనసేన ఆధ్వర్యంలో మదనపల్లె సబ్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా శ్రీచందు మాట్లాడుతూ రాష్ట్రంలో సాధారణ ప్రభుత్వ హాస్టల్స్, కస్తూరిబా, మోడల్ స్కూల్స్,సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, విద్యార్థులు నడుపుకుంటున్న హాస్టల్స్ (స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్),ఐదో తరగతి నుంచి పదవ తరగతి వరకు ఒక్కో విద్యార్థికి మూడు పూటల భోజనం ఖర్చు రూ.46 ఉందన్నారు.ఇంటర్ నుండి పీజీ వరకు ఒక్కో విద్యార్థికి మూడుపూటల భోజనం ఖర్చు రూ.53లుగా ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు.అయితే కాంట్రాక్టర్లు లాభపేక్ష వల్ల పౌష్టికాహారం అందించకుండా భోజన పథక విధానాన్ని అవలం బిస్తున్నారన్నారు.విద్యార్థులకు వడ్డించిన భోజనం తిని నాలుగు రోజులు ఇబ్బంది పడినట్లు గతవారం కలెక్టర్ల సమావేశంలో చిత్తూరు తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ చర్చించడమే ఇందుకు ఉదాహరణ అన్నారు.పక్క రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులకు సన్నబియ్యం అందించి పౌష్టికాహారాన్ని పెంచే విధంగా చర్యలు తీసుకుంటుంటేమన ప్రభుత్వాలు జైలు ఖైదీల కంటే ఘోరంగా విద్యార్థులకు భోజనాన్ని అందిస్తుండడం బాధాకరమన్నారు.ఒక్కజైలు ఖైదీకి మూడు పూటలా భోజనం ఖర్చు రూ.225 ఉందని,వీరిలో సగభాగం కూడా విద్యార్థులకు ఖర్చు పెట్టట్లేదని,ఈ విధానం ప్రభుత్వం మార్చుకోవాలని సూచించారు.ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల నాయకులతోపాటు సిపిఐ, ఎస్ఎఫ్ఐ,రాయలసీమ విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడు తూబరాబోయే విద్యా సంవత్సరంలో సన్నబియ్యాన్ని విద్యా ర్థులకు అందించి నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని, కాస్మోటిక్ చార్జీలను తక్షణమే పెంచాలని డిమాండ్ చేశారు.బహుజన సేన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రులను కలిసి విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాన్ని కూలంకుషంగా వివరించి సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరుతామని శ్రీచందు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సమాఖ్య అధ్యక్షులు కోనేటి దివాకర్, ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు నరసింహులు,నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, వాల్మీకి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, బీసీ సంక్షేమసంఘంమహిళా నాయకురాలు మల్లిక,ఓబీసీ విద్యార్థి సంఘం వెంకట్ యాదవ్,సిపిఐ మురళి,బహుజనసేన మహిళ అధ్యక్షురాలు మేరీ,నాయకులు గిన్నెల మనోహర్ రెడ్డి,పుల్లూరి జయశంకర్,ఆటో యూనియన్ నాయకులు లక్ష్మీనారాయణ,కొమ్ము హరిబాబు,రాఘ వేంద్రయాదవ్,బురుజుశివశంకర్,భానుప్రకాష్,సిద్ధిగల నరేష్,మావిళ్ళ వెంకటేష్,ముక్తియార్ బాషా,ప్రభాకర తదితరులు పాల్గొన్నారు.

# బి.కొత్తకోటలో ఘనంగా వరల్డ్ ఎలక్ట్రిషన్ డే




– సమస్యల పరిష్కారానికి ఐకమత్యంతో సాగాలని తీర్మానం

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని బి.ఎస్.ఆర్ కళ్యాణ మండపం నందు ఏర్పాటు చేసిన వరల్డ్ ఎలక్ట్రిషన్ డేని మంగళ వారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ ఐకమత్యంతో ముందుకెళ్తే ప్రభుత్వం నుండి వచ్చే సదుపా యాలను సద్వినియోగం చేసు కోవచ్చన్నారు.ప్రతి ఒక్కరూ తప్పకుం డా లేబర్ కార్డ్స్ చేసుకోవాలని కోరారు.అలాగే సభ్యత్వం కూడా చేసుకోవాలన్నారు.సభ్యత్వ రుసుము యూనియన్ సంబ ంధించిన ఎలక్ట్రిషన్స్ ఏదైనా ఆపదలో ఉంటే వారిని తక్షణం కాపా డుకోవడానికి మన సభత్యం అనే రుసుము ఉంటుందన్నారు.ఎవరికి ఏ సమ యంలో,ఏంజరుగుతుందోతెలీదుకాబట్టిసభ్యత్వసం అనేది తప్పని సరిగాతీసుకోవాలనితెలిపారు.ఈకార్యక్రమంలో గోవిందు సామీ,గౌరవ అధ్యక్షులు శత్రుఘ్న,జి.నరేంద్ర,వైస్ ప్రెసిడెంట్,ట్రెజరర్ కందుకూర్ ఆనంద్,కమిటీ మెంబర్స్తుపాకుల క్రాంతి కుమార్,అక్బర్ అలీ బాషా,పెద్దమండ్యంగణేష్,రెడ్డెప్పగందోడి,ములకలచెరువు శీన,అబ్దుల్లా మద్దయ్యగారిపల్లి చంద్ర,నియోజకవర్గం ఎలక్ట్రిషన్లు పాల్గొన్నారు.



# భూమిలేని నిరుపేదలందరికీ సాగుభూమి పంపిణీ చేయాలి

– వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో సాగుభూములు లేని వ్యవ సాయ కార్మిక పేదలందరికీ సాగుభూమిని పంపిణీ చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బి.కొత్తకోట మండల కార్యదర్శి పి.నారాయణస్వామి,ఏఐటియుసి మండల కార్యదర్శి జి.రఘునాథ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ వ్యవ సాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ కార్మిక సంఘం మరియు ఏఐటీయుసి మండల సమితుల ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 11 గంటలకు మండల తహసీల్దార్ మహ మ్మద్ అజారుద్దీనుకి డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మికులకు సమగ్ర కేంద్ర చట్టాన్ని అమలు చేయాలని,కార్మికుల రక్షణ కోసం చట్టబద్ధమైన సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని,పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని,ఉపాధి హామీ పథకంలో 200 రోజులు పనిదినాలు కల్పించి,రోజుకు 700 రూపాయల కూలి ఇవ్వాలని,పెండింగులో ఉన్న బకాయిలు వెంటనే చెల్లించాలని,55 సంవత్సరముల నిండిన వ్యవసాయ కార్మికులందరికీ నెలకు రూ.10 వేలు వృద్ధాప్య పింఛన్లు ఇవ్వాలని,కేరళ రాష్ట్ర నమూనాలో సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను అమలు చేయాలని,కార్మికుల పిల్లలకు కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్యను అందించాలని,ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు తప్పనిసరి చేసి,ప్రభుత్వ రంగంలోని బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని,దేశవ్యాప్తంగా కులగణనను సాధారణ జనాభా గణనలతోపాటు నిర్వహించాలని,రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్షులు ఎస్.తంబయ్య శెట్టి,మండల నాయకులు జి.శంకర, గంగన్న ,ప్రసాద్,లక్ష్మన్న,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# కోదండ రామస్వామి ఆలయానికి వితరణ



**నందలూరు మేజర్‌న్యూస్:** మండలంలోని నాగిరెడ్డిపల్లిమేజర్ గ్రామపంచాయతీ. అరవ పల్లెలో వెలిసిన శ్రీ కోదండరామ స్వామి వారిఆలయఅభివృద్ధికిపునగాని సుబ్బనర సయ్య జ్ఞాపకర్థం వారి కుమారులు పునగాని అంజన్ కుమార్ యాదవ్, పునగాని గుణ యాదవ్‌లు రూపాయలు 20116/ –ఆలయ కమిటీనిర్వాహకులకుఅందజేశారు. ఈ కార్య క్రమంలోఆలయ ధర్మకర్త మండలి సభ్యులు, గంపసుధాకర్ , నడివీధి సుధాకర్ , మహేష్ ,ఆకులచలపతి , గురువుగారి వాసు, ఆలయ ప్రధాన అర్చకులు సరస రవికుమార్ శర్మ ,పునగాని గుణ యాదవును సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు

# ఉపాధ్యాయుల మనోభావాలను గౌరవించినందుకు ధన్యవాదాలు



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** ఎస్‌జిటి ఉపా ధ్యాయుల మనోభీష్టాన్ని గౌరవించి పెద్ద మనసుతో ఉపాధ్యాయుల ఆవేదనను అర్థం చేసుకొని ఎస్జిటి ఉపాధ్యాయ బదిలీలలో వెబ్ కౌన్సిలింగ్‌ను రద్దుచేసి మాన్యువల్ కౌన్సి లింగ్‌కుఅంగీకరించినటువంటి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికివిద్యాశాఖమంత్రి నారా లోకేష్‌కి ఉపాధ్యాయ లోకం పక్షాన కృతజ్ఞతలు తెలియ జేసినట్లు అన్నమయ్య జిల్లా ఎస్టీయు జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ బుదారపు నరేంద్రనాథ్ ఒక సమావేశంలో ధన్యవా దాలు తెలియజేసి కొనియాడారు. ఉపాధ్యా య ఎమ్మెల్సీలు , ఐక్య ఉపాధ్యాయ సంఘం నాయకుల విజ్ఞప్తిని విజ్ఞతతో ఆలోచించి వెబ్ కౌన్సిలింగ్ను రద్దు చేయడం చాలా సంతో షించదగ్గ విషయం అని అన్నారు. ఈ సమా వేశంలో ఎస్.టి. యు, యు.టి.ఎఫ్, పి.ఆర్. టి.యు ఐక్య ఉపాధ్యాయ సంఘం నాయ కులు శీపాల ఉమామహేశ్వర్, డి .హరినాథ్, వల్లూరు సిద్దయ్య, పుత్త సాంబశివరావు, రమణమూర్తి శివరాం ప్రసాద్, సుబ్బారావు మొదలగు వారు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి 20వేల అందజేత

**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** మండల పరిధి లోని రెడ్డిపల్లి అరుంధతి వాడ గ్రామానికి చెందిన తాళ్లపాక సుబ్బమ్మ (82) మరణ వార్త విన్న రొంపిచర్ల మురళి ఋతురాలి కుటుంబానికి 20వేల రూపాయల దహన సంస్కారాల కోసం అందజేయడం జరిగిం దని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రొంపిచర్ల మురళి మాట్లాడుతు తాళ్లపాక సుబ్బమ్మ కు భర్త ఉండేవాడని ఆయన గతంలో మం ణించడం జరిగిందని తెలియజేశారు. సుబ్బ మ్మకు సంతానం లేకపోవడం వల్ల రొంపిచర్ల మురళి అందజేసిన 20000 రూపాయలతో దహన సంస్కారాలు నిర్వహిం చడం గమనార్హం. తాళ్లపాక సుబ్బమ్మకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతురాలికి సొంత ఇల్లు కూడా లేదు అని ఈమె ఒంటరి మహిళ నిరుపేదరాలని పేర్కొ న్నారు. ఇలాంటి మృతురాలకి సహాయం చేయడం సంతోషంగా భావిస్తున్నానని రొంపిచర్ల మురళి తెలియజేశారు.



# ప్రజాదరణ లేకనే ఓటమిపాలయ్యావు



▪ ఈవీఎంలో మోసం అనడం సిగ్గుచేటు ▪ మీరు 151సీట్లు గెలిచినప్పుడు అక్రమమా సక్రమమా ▪ శ్రీకాంత్ రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారు ▪ మాజీ జెడ్పిటిసి మల్లు నర్సారెడ్డి

**సంబేపల్లి మేజర్ న్యూస్:** నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన శ్రీకాంత్ రెడ్డి 2024 ఎన్నికల్లో ప్రజాదరణ లేకనే ఓటమిపాలయ్యారని మాజీ జెడ్పిటిసి మల్లు నర్సారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం సంబేపల్లి లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈవీఎంల మోసం తోనే తాము ఓటమి పాలయ్యామని చెప్పుకోవడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. 2010 ఉప ఎన్నికల నుండి 2014, 2019 ఎన్నికల్లో వచ్చిన ఓట్ల మెజార్టీ తగ్గుతూ వచ్చిందన్నారు. సంబేపల్లి మండలంలో 2014 ఎన్నికల్లో దాదాపు తొమ్మిది వేలు మెజార్టీ రాగా 2019 ఎన్నికల్లో 4000 కు పడిపోయింది అన్నారు. 2024 ఎన్నికల్లో టిడిపికి 2500 ఓట్ల మెజార్టీ వచ్చింది అంటే నీ పనితీరు ఎలా ఉందో దీనిని బట్టి అర్థమవుతుందన్నారు. రాయచోటి నియోజకవర్గంలో 15 సంవత్సరాలు ఎమ్మెల్యేగా కొనసాగిన నీవు ప్రజలకు పనికొచ్చే ఒక్క మంచి పని చేసినట్టు నిరూపించగలరా అని మండిపడ్డారు.మా యువ నాయకుడు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ప్రజలలోకి చొచ్చుకొని పోయి నియోజకవర్గ అభివృద్ధి కొరకు కృషి చేస్తున్నారన్నారు. మీకు అది నచ్చకే పిచ్చి పట్టి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. మా మంత్రిని మాట్లాడే నైతిక హక్కు మీరు ఓటమి పాలైనప్పుడే కోల్పోయారన్నారు. 2024 ఎన్నికల్లో జగన్ పాలనపై ప్రజలు విసుగు చెంది కూటమి ప్రభుత్వానికి 164 సీట్లు ఇస్తే ట్యాంపరింగ్ అని పిచ్చి పట్టిన వారిలా మాట్లాడడం సరికాదన్నారు. మీరు ప్రజలకు మేలు చేసి ఉంటే 151 సీట్ల నుండి 175 కు పెరిగేవి అని మీ పాలన నచ్చకే 11 సీట్లకు పరిమితమయ్యారన్నారు. రాయచోటి ప్రజలకు మీరు మేలు చేయలేదు కాబట్టే మెజారిటీ తగ్గుతూ వచ్చి 2024 ఎన్నికల్లో ఓటమిపాలయ్యారన్నారు. నీ సొంత ఊర్లోనే గత ఎన్నికలకు ఈ ఎన్నికలకు మెజారిటీ తేడా చూస్తే ప్రజల తీర్పు అర్థమవు తుందన్నారు. 80,000 నుంచి 32 వేలకుఎలా పడిపోయావు దాని అర్థం తెలుగుదేశం ఓటు బ్యాంకుతో పాటు నీ వ్యతిరేక ఓట్లు పెరగడం కారణం కాదా అన్నారు. ఒక సంవత్సరం తర్వాత నీ ఓటమి గురించి బయటకు వచ్చి మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా ఓటమిని అంగీకరిస్తే హుందాగా ఉండేదన్నారు.రాయచోటినియోజకవర్గానికి 15 సంవత్సరాల కాలంలో ఒక ప్రాజెక్టు తీసుకు రాలేదనిఅందుకేప్రజలునీకు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పారన్నారు. రాజకీయ అజ్ఞానిలామాట్లాడడంమానుకొని నియోజ కవర్గ అభివృద్ధికిసహకరించాలని సూచించారు.

## మహిళలను కించపరిచే వారికి పుట్టగతులుండవ్






**రాజంపేట ,మేజర్‌న్యూస్:** మహిళలను కించపరిచే విధంగా మాట్లాడే పత్రికలు కానీ, నాయకులు కానీ పార్టీలు కానీ పుట్టగతులు లేకుండా పోతాయని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఒక చానల్లో అమరావతి మహిళలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం పట్ల మహిళలు ర్యాలీ నిర్వహించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోర్త్ ఎస్టేట్ పేరు చెప్పి ఇష్టారాజ్యంగా మహిళలను కించపరిచే విధంగా కార్యక్రమాలు చేయడం సబబు కాదని,ప్రజలు గుణపాఠం చెప్పినా కొందరికి ఇంకా బుద్ధి రాలేదనీ,హద్దుమీరితే బడిత పూజ తప్పదని,మీడియా అడ్డం పెట్టుకొని ప్రజలు మరియు మహిళలపై ఇష్టం వచ్చినట్లు అసభ్యకరంగా మాట్లాడితే తగిన గుణపాఠం చెప్పాల్సి ఉంటుందనీ,మీ ఇంట్లో మహిళలను ఇలాగే మాట్లాడతారా అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.మహిళలను, ప్రాంతాలను వారి మనోభావాలనుగౌరవిం చలేని వారికి తగిన గుణపాఠం చెప్తాం అని ,మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ ఆఫీస్ నందు ఏవో కి వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు ప్రజలు పాల్గొనడం జరిగినది.




## చమర్తి ఆధ్వర్యంలో ఘనంగా బాలయ్య జన్మదిన వేడుకలు



**రాజంపేట ,మేజర్‌న్యూస్ :** రాజంపేట టిడిపి కార్యాలయం నందు మంగళవారం జూన్ 10వ తేదీన హిందూపురం ఎమ్మెల్యే మరియు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను తెలుగు తమ్ముళ్లతో కలిసి టిడిపి కార్యాలయంలో కేక్ కట్ చేసిన రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన నట సింహం బాలకృష్ణకి జన్మదినశుభాకాంక్షలు తెలియ జేస్తున్నామని, భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థితికి ఎదిగి భారతదేశ గర్వించదగ్గర నటుడిగా, నాయకునిగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొనడం జరిగినది.

## షైనింగ్ స్టార్స్ అవార్డులు స్వీకరించిన ఆరుగురు విద్యార్థులు







**కలికిరి మేజర్‌న్యూస్:** కలికిరి మండలానికి చెందిన ఆరుగురు విద్యార్థులుషైనింగ్‌స్టార్స్ 2025 అవార్డులు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చమకూరిచే అందుకున్నారు. 2024 - 25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులు కలెక్టర్ చే ప్రభుత్వం పంపిణీ చేస్తారు.అందులో భాగంగా కలికిరి మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడినతరగతుల పాఠశాల విద్యార్థులు ఏ లక్ష్మీప్రియ, ఎల్ దివ్య, బిశిరీషఉత్తమమార్కులసాధించిసైనింగ్‌స్టార్స్ అవార్డుకు ఎంపికయ్యారు. అలాగే ఆదిస్ ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థి కే గోవర్ధన్ రెడ్డి, అక్షర స్కూల్ విద్యార్థి జె జీవన్ కుమార్, బాలికోన్నత పాఠశాల విద్యార్థిని జెన్నీఫర్ సలోని కలెక్టర్ చేతుల మీదుగా షైనింగ్ స్టార్ అవార్డులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారికి ప్రభుత్వం తరఫున 20000రూపాయలునగదుబహుమతి అందించినట్లు వారు తెలిపారు.

## ఇరువర్గాల మధ్య ఘర్షణ : కేసు నమోదు చేసిన పోలీసులు

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** వ్యవసాయ పొలం వద్ద ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది.పోలీసుల కథనం మేరకు వివరాలు.మండలంలోని మొర్రోల్ల పల్లిలో కాపురముండే వెంకటరమణ కుమారుడు కాంతారావు తన వ్యవసాయ పొలం వద్ద ఉండగా అదే గ్రామానికి చెందిన ఎం.సోమశేఖర్,సునీల్,లావణ్య,అమరావతి, గిరిబాబు,మౌనిక,కిట్టమ్మ అనువార్లు కాంతారావుని అసభ్యకరంగా తిట్టి కొట్ట డానికి వస్తూ ఉండగా,ఇది గమనించిన కాంతారావు భార్య మరియు కుమార్తె అడ్డురాగా పైవారందరూ కలిసి కాంతారావును మరియు అతని కుటుంబ సభ్యులను కట్టెలతో ఇటుక రాయితో మరియు చేతులతో కొట్టి మొద్దు గాయాలు కలిగించారు.సునీల్ అను అతను కాంతారావు భార్యను ఇటుకతో తలపై కొట్టి రక్తగాయం కలిగించాడు మరియు చీరను కూడా లాగారని కాంతారావు ఫిర్యాదు చేయగా అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం

– యువ నేత నిచ్చల్ నాగిరెడ్డి



**సంబేపల్లి మేజర్‌న్యూస్:** బీడు భూముల్లో బంజరు భూముల్లో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని టిడిపి యువ నేత రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి తనయుడు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని నాగిరెడ్డిగారి పల్లె గ్రామం బండకాడపల్లిలో పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, భావితరాలకుముప్పువాటిల్లకుండా పర్యా వరణాన్ని కాపాడేందుకుఅందరూమొక్కలునాటి వాటిని సంరక్షించా ల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రతి గ్రామంలో ప్రతి ఇంటి వద్ద కనీసం ఒక్క మొక్కను నాటి పెంచాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువ గళం సిద్ధారెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**విలేఖరులు కావలెను**

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

**8897594213, 9515583664**

# జన సైనికుడు సిరియాల శివకుమార్ పుట్టినరోజు వేడుకలు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు మండలం ఓబనపల్లి పంచాయతీకి చెందిన జనసేన పార్టీ సైనికుడు సిరియాలశివకుమార్ తన 30వ పుట్టినరోజు వేడుకలుతనస్వగృహంలో,సోదరులు సిరియాల సునీల్, సిరియాల అనిల్, బంధువులు, ఆప్తులు శ్రేయోభిలాషుల మధ్య కేక్ కట్ చేసి పంచి పెట్టడం జరిగినది. వివరాలలోకి వెళితే శివకుమార్ జనసేనపార్టీలో 2014లో కార్యకర్తగాప్రస్థానంమొదలై నేడు క్రియాశీలక సభ్యునిగా కొనసాగుతుండడం విశేషం, టిడిపికి పెట్టిన కోట అయిన ఊబనపల్లె పంచాయతీలో, జనసేన కార్యకర్తగా మొదలైన ప్రయాణం, ప్రజా సమస్యలపై మొదటి నుండి పోరాడుతూ గ్రామ పంచాయతీలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా సంబంధిత అధికారులతోమాట్లాడిసమస్యలను పరిష్కరించే దిశగా సిరియాల ముందుంటారని, జనసేన పార్టీలో అందరితో సత్సంబంధాలు కలిగిపార్టీకార్యక్రమాలలోచురుకుగా పాల్గొంటారని, ఈ పుట్టినరోజు సందర్భంగా అతనికి అంతా మంచి జరగాలని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సిరియాల సన్నిహితులు ఈ సందర్భంగా తెలియజేశారు.

# భూ తగాదాలతో ఇరు కుటుంబాల మధ్య ఘర్షణ

– మహిళకు తీవ్ర గాయాలు – కేసు నమోదు చేసిన పోలీసులు

**మదనపల్లి రూరల్,మేజర్ న్యూస్ :** భూతగాదాలతో అన్నదమ్ముల మధ్య తలెత్తిన ఘర్షణ పరస్పర దాడులకు దారితీసింది. ఈ దాడిలో ఓ మహిళ తీవ్రంగా గాయపడింది. ఈ సంఘటన మంగళవారం కురబలకోట మండలంలో జరిగింది. ముదివేడు పోలీసుల కథనం మేరకు వివరాలు కురబలకోట మండలం,నందిరెడ్డిగారిపల్లి పంచాయతీ,బండపల్లికి చెందిన శ్రీనివాసులురెడ్డి,వెంకటరామిరెడ్డిలు అన్నదమ్ములు. వీరికి గ్రామంలో 7.10 ఎకరాల పొలం ఉంది. అయితే అన్నదమ్ముల మధ్య పొలం భాగపరిష్కారం కాకపోవడంతో శ్రీనివాసులురెడ్డి సర్వే నిమిత్తం చలానా కట్టాడు. ఈ క్రమంలో సర్వేయర్లు భూమిని సర్వే చేసేందుకు రాగా శ్రీనివాసులురెడ్డి అన్న వెంకటరమణారెడ్డి అడ్డుకున్నాడు. ఈ విషయమై అన్నదమ్ముల మధ్య మాటమాట పెరిగింది. ఇది కాస్త ఘర్షణకు దారి తీయడంతో ఆగ్రహించిన వెంకటరమణారెడ్డి, భార్య లక్ష్మీదేవి, వీరి కుమారుల చంద్రశేఖర్ రెడ్డి, శివకృష్ణారెడ్డిలు కర్రలు, రాడ్లతో శ్రీనివాసరెడ్డి అతని భార్య అమరావతి (44)పై విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ దాడిలో అమరావతికి చేయివిరగగా తీవ్రగాయాలయ్యాయి .గాయపడిన బాధితురాలిని కుటుంబ సభ్యులు మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ముదివేడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# మహిళలను కించపరిచిన వారిని అరెస్టు చేయాలి : దాసరిపల్లి కల్పనా రెడ్డి

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** దేవతల రాజధాని అమరావతి మహిళలను కించ పరిచేవిధంగావ్యాఖ్యానించిన సాక్షి యాంకర్, కృష్ణంరాజును వెంటనే అరెస్టు చేయాలని ఎండి భారతి రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని తంబళ్లపల్లె టిడిపి ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి సతీమణి కల్పనా రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర కలల రాజధాని అమరావతి మహిళలపై జర్నలిస్టు ముసుగులో సంస్కారహీనులు మహిళలపై చేసిన నీచమైన వ్యాఖ్యలకు జగన్ రెడ్డి, భారతిరెడ్డిలుబహిరంగక్షమాపణ చెప్పాలన్నారు. రాష్ట్ర రాజధానికి భూములు ఇచ్చి త్యాగం చేసిన అమరావతి మహిళలు గత వైకాపా పాలనలో రాజధాని కోసం 16 30 రోజులు ఉద్యమం చేసిన వీర వనితలని కొనియాడారు. అమరావతి విధ్వంసమే లక్ష్యంగా వైకాపా నిసిగ్గుగా అమరావతి పై దుర్మార్గపు దాడి చేయడం క్షమించరాని నేరమని అమరావతి మహిళల ఉసురు తగిలి వైకాపా నామరూపాలులేకుండాపోతుందని శాపనార్థాలు పెట్టారు. ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ కూటమి పాలనలోరాజధానిఅమరావతి దినదినాభివృద్ధిచెందుతోందనివైకాపా ఎన్ని కుయుక్తులు పన్నినా అమరావతి దేవతల రాజధానిగా దేశంలోనే అగ్ర రాష్ట్రంగా నిలవడం ఖాయమన్నారు. అమరావతిమహిళలపైసాక్షి ఛానల్ డిబేట్లో జర్నలిస్టు కృష్ణంరాజు చేసిన అభ్యంతరకరమైన వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూవెంటనేఅతనినిఅరెస్టుచేసి భవి ష్యత్తులో అమరావతిపై ఎలాంటి దుష్ప్రచారం చేయకుండా కఠిన చర్యలు చేపట్టాలని కోరారు.



# అట్టహాసంగా నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు

– ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా – బాలయ్య ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పద్మభూషన్,ప్రముఖ సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఆయన అభిమానులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని నీరుగట్టువారిపల్లెలోని అన్నా క్యాంటీన్ వద్ద జరిగిన ఈ వేడుకలకు ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా కేక్ కట్ చేసి బాలకృష్ణ అభిమానులు, కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నటుడుగా ఎన్నో సినిమాల్లో విలక్షణమైన పాత్రలు పోషించి ప్రజల హృదయాల్లో ముద్ర వేశారన్నారు. ఎమ్మెల్యేగా ప్రజలకు విశేషమైన సేవలు అందిస్తూ హైదరాబాదులో ఇండో – అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి నిర్మించి అతి తక్కువ ఫీజులతోనే క్యాన్సర్ వ్యాధికి వైద్యం అందిస్తున్న గొప్ప వ్యక్తి అని బాలకృష్ణ కొనియాడారు. బాలకృష్ణని పూర్తిగా తీసుకొని ఆయన అభిమానులు, టిడిపి నాయకులు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రజలకు పెద్దఎత్తున అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బాలయ్య ఫ్యాన్స్ అసోసియేషన్ నాయకులు యర్రబల్లి వెంకటరమణా రెడ్డి, బొమ్మిశెట్టి పురుషోత్తం, ఎస్.ఆర్.షంషీర్,తమ్మిశెట్టి రామకృష్ణ,హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్,టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోదెం సిద్దప్ప,రామిశెట్టి నీలకంఠ,బండి పవన్ కుమార్,జీవి నాయుడు,వేమయ్య,సురేష్ తదితరులు పాల్గొన్నారు.